

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....


# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 349 ఎడిటర్: కె.యువరాజ్ మంగళవారం 29-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-


వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు

## నేతన్నల సంక్షేమమే అస్త్రంగా..

# సిరిసిల్లపై సీఎం గురి!

**- సీఎం హోదాలో తొలిసారిగా జిల్లాకు.. - హ్యాండ్లూమ్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ - రూ. 200వందల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (వన్‌నేషన్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. వచ్చే ఎన్నికల్లో ఈ నియోజకవర్గాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. అందులో భాగంగా నేత కార్మికుల సంక్షేమాన్నే ఆయన ప్రధాన అస్త్రంగా మలుచుకుంటున్నారు. ఇక్కడ నేతన్నల సంఖ్య.. ఎన్నికలను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ నెల 30, బుధవారం రేవంత్‌రెడ్డి సిరిసిల్లలో పర్యటించనున్నారు.

ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి సిరిసిల్ల పట్టణానికి వస్తున్న నేపథ్యంలో.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఈ పర్యటనను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. రగడు బైపాస్ వద్ద సుమారు లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. వస్త్ర ఉత్పత్తి నిలయంగా పేరొందిన జిల్లాలో నేతన్నల సంక్షేమం, మహిళల సాధికారతతో పాటు విద్య, మౌలిక వసతుల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టనున్నారు.

### 'నేతన్న బజార్'పై కీలక ప్రకటన!

నేతన్న ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసింది. సిరిసిల్ల సాంచాలపైన త యారు చేసే పెట్టికోట్, పాలియెస్టర్ వస్త్రాల విక్రయాలకు వీలుగా 'నేతన్న బజార్' ఏర్పాటుపై సీఎం కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. దీనికి

5లో

# ఏనుగులను అటవీ ప్రాంతాలకు మళ్లించండి

**- అధికారులకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశం**



అమరావతి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా పడిపుట్లబైలు సమీపంలో సంచరిస్తున్న ఏనుగుల గుంపును అడవిలోకి మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను తెచ్చి, ఏనుగుల గుంపును మళ్లించే అపరేషన్ చేపట్టాలని సూచించారు. హనుమాన్ బృందాలు, పోలీస్, రెవిన్యూ, విద్యుత్ శాఖల సమన్వయంతో ఏనుగుల కదలికలపై నిరంతర నిఘా పెట్టాలని స్పష్టంచేశారు. చిత్తూరు జిల్లాలో ఏనుగుల సంచారంపై అటవీ అధికారులతో పవన్‌కల్యాణ్ సోమవారం చర్చించారు.

గత 15 రోజులుగా 11 ఏనుగుల గుంపు నుంచి రెండు ఏనుగులు విడిపోయి పడిపుట్లబైలు ప్రాంతంలో సంచరిస్తూ.. పుండ్లవల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో పంటలకు నష్టం చేస్తున్నట్టు అధికారులు వివరించారు. ప్రస్తుతం ఒక ఏనుగుల గుంపు మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, మరో రెండు చిత్తూరు వైపు కదులుతున్నట్టు తెలిపారు. ఏనుగుల సంచారంతో పాకాల, పులిచెర్ల, చంద్రగిరి మండలాల ప్రజలకు ముప్పుగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా, పంటలకు నష్టం వాటిల్లకుండా ఏనుగులను అటవీ ప్రాంతాల వైపు మళ్లించేలా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను పవన్‌కల్యాణ్ ఆదేశించారు.

## చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ

# సంగారెడ్డి లో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

**- భారీ ర్యాలీ, సభ నిర్వహించి , అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ - ఓట్ల తొలగింపే లక్ష్యంగా SIR: ఎంపీ సురేష్ షెట్కార్ - అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదు: నిర్మలా జగ్గారెడ్డి - ఓటర్ల హక్కుల పరిరక్షణకు బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి: చంద్రశేఖర్ రెడ్డి**




**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (వన్‌నేషన్):** ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఓట్లను తొలగించడమే లక్ష్యంగా ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (SIR) ప్రక్రియ కొనసాగుతోందని మెదక్ ఎంపీ సురేష్ షెట్కార్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఓట్ల గల్లంతు, ఎన్నికల కమిషన్‌పై నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రామ్ నగర్ రామ్ మందిర్ వద్ద గల జగ్గారెడ్డి ఇంటి నుండి మొదలుకుని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నాయకులు,

5లో

# బీసీ సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యం

**- కవచాలు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (వన్‌నేషన్):** రాష్ట్రంలో బీసీ సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బీసీ సంక్షేమ శాఖపై సోమవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇప్పటివరకు 1.30 లక్షల మంది విద్యార్థులకు ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిపల నిధులు రూ.450 కోట్లను నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. గీత కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిన 'కాటమయ్య రక్షణ కవచాలు' పథకం కింద ఇప్పటివరకు 50 వేల మందికి కిట్లు మంజూరు కాగా, ఇప్పటికే 40 వేల కిట్లను అందించామని తెలిపారు.

ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మరో 10 వేల మందికీ కిట్లను అందిస్తామన్నారు. ఈ పథకం కోసం మొత్తం రూ.60 కోట్లను ఖర్చు చేస్తున్నామని

6లో

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?

బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?

అయితే రండి...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.







9948222240

# అంబేద్కర్ నగర్ గణేశుని లడ్డు వేలం పాటలో రూ" 1,87,000/- కైవసం చేసుకున్న రాధాకృష్ణ దంపతులు




**శేరి లింగంపల్లి ప్రతినిధి (అనిల్), సెప్టెంబర్ 28 (వన్ నేషన్):** శేరి లింగంపల్లి నియోజక వర్గం హాఫీజ్ పెట్ డివిజన్ అంబేద్కర్ నగర్ లో గణేష్ లడ్డు ని వేలం పాటలో రాధాకృష్ణ దంపతులు రూ 1,87,000/- కైవసం చేసుకున్నారు. రెండవ లడ్డుని మేకల నరేందర్ దంపతులు రూ " 86000/- కైవసం చేసుకున్నారు. అలాగే మూడవ లడ్డు ని రూ " 65000/- ఉప్పరి వినోద్ కుమార్ దంపతులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దలు పిల్లలు మహిళలు పాల్గొన్నారు.

# బాపూజీ ఆశయాలను నెరవేర్చినప్పుడే మనమిచ్చే ఘనమైన నివాళి

## - తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి - ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (వన్‌నేషన్):** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆ శయాలను నెరవేర్చినప్పుడే మనం ఆయన కు మనమిచ్చే ఘనమైన నివాళి అని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులికారి గో వర్ధన్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య సమరయో ధుడు, తెలంగాణ తొలి ఉద్య మకారుడు ఆ చార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయం తి కార్యక్రమంలో భాగంగా అశోక్ నగర్ లోని విగ్రహం వద్ద పూ లమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు.

# కబడ్డీలో అదరగొట్టిన అభ్యాస్ హైస్కూల్ విద్యార్థులు

## - మూడు విభాగాల్లో అద్భుత ప్రతిభ -- ఓవరాల్ గేమ్ ఛాంపియన్‌షిప్ కప్ సొంతం



**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (వన్‌నేషన్):** యెల్లమ్మబండలోని అభ్యాస్ హైస్కూల్ విద్యార్థులు కబడ్డీలో తమ సత్తా చాటారు. సెప్టెంబర్ 27న హెచ్ఎంటి గ్రౌండ్స్‌లో నిర్వహించిన పహిల్వాన్ క్లబ్ ఇంటర్ స్కూల్ ఛాంపియన్షిప్ 2026--27లో పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. అండర్--12 బాలికల విభాగంలో ప్రథమ స్థానం, అండర్--16 బాలుర విభాగంలో ప్రథమ స్థానం, అండర్--16 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు ఘన విజయాన్ని అందించారు. విద్యార్థుల సమిష్టి కృషి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, అద్భుతమైన ఆటతీరు అభినందనీయంగా నిలిచాయి. మూడు విభాగాల్లో కనబరిచిన సమగ్ర ప్రతిభకు గుర్తింపుగా అభ్యాస్ హైస్కూల్‌కు "ఓవరాల్ గేమ్ ఛాంపియన్‌షిప్ కప్" లభించింది. ఈ విజయం పాఠశాల విద్యార్థుల క్రీడా ప్రతిభకు నిదర్శనంగా నిలవడంతో పాటు, పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు కోచ్‌ల ప్రోత్సాహానికి ప్రతిఫలంగా నిలిచింది. విజేత విద్యార్థులను, కోచ్‌లను, ఉపాధ్యాయులను అభ్యాస్ హైస్కూల్ యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ అభినందించారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# గుర్రం జాషువా సామాన్యకవి కాదు!

## -పద్మశ్రీ కొలకలూరి ఇనాక్



**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (వన్‌నేషన్):** సామాన్య ప్రజల ఈతిభాధలను మహాకావ్యాలుగా మలిచిన పద్యశిల్పి గుర్రం జాషువా సామాన్య కవికాదని మహాకవి అని ఎస్. వి. యూనివర్సిటి పూర్వ ఉపకులపతి పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ పేర్కొన్నారు.ప్రజల భాషను, దళితులకు జరిగిన చారిత్రక విద్రోహాలను తన ఖండకావ్యాల ద్వారా ఎండగట్టిన గొప్పకవి జాషువా అన్నారు.ప్రముఖ కవి డా.బిక్కి కృష్ణ అధ్యక్షతన హైదరాబాద్ రవీంద్రభారతిలో గుర్రం జాషువా జయంతి వేడుకలు.. అంగరంగ వైభవంగా జరిగాయి.గౌతమబుద్ధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జయంతి ఉత్సవాల్లో కోగంటి రాజ్యలక్ష్మి, నరసింహారావు, దాసరి సుబ్బారావుల స్మారక పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో తెలుగు వన్ వ్యవస్థాపకులు కంఠంనేని రవిశంకర్ కోగంటి నరసింహారావు రాసిన "బుద్ధోపదేశం" కావ్యాన్ని ఆవిష్కరించారు.ఫౌండేషన్ ఛైర్మన్ డా. కోగంటి ఉషారాణితో పాటు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి,డా.వి. డి. రాజగోపాల్, డా. పి. విజయలక్ష్మి పండిట్, డా. జెల్ది విద్యాధర్, డా. ఫణీంద్ర, ఐనంపూడి శ్రీలక్ష్మి,ఎ.ఎల్. కృష్ణారెడ్డి, కోగంటి శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.వివిధ రంగాలకు చెందిన పదిహేను మందికి జాతీయపురస్కరాలు అందజేశారు. కవిసమ్మేళనాన్ని రవీంద్రబాబు, వనజలు నిర్వహించారు.



# కడిమెట్ల గ్రామములో కార్డెన్ అండ్ సెర్చ్





**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 27 MD యూసుఫ్ (వన్ నేషన్):** కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ IPS గారి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు సబ్ డివిజన్ ఇంచార్జ్ పత్తికొండ శ్రీ DSP వెంకట్రామయ్యగారి పర్యవేక్షణలో ఎమ్మిగనూరు మండలములోని కడిమెట్ల గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలను నియంత్రణ చేయడంలో భాగంగా ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ S.చిరంజీవి గారు, ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ కంబగిరి రాముడు గారు, ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ K. శ్రీనివాసులు గారు, ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి గారు,నందవరం మండలము పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ M. తిమ్మారెడ్డి గారు మరియు రూరల్ సర్కిల్ పోలీస్ సిబ్బంది 40 మంది కలసి ఎమ్మిగనూరు మండలము, కడిమెట్ల గ్రామములో ఈ రోజు అనగా 27-09-2026వ తేదీన ఉదయము 06.00 గంటలకు కార్డెన్ అండ్ సెర్చ్ (గ్రామాన్ని చుట్టు ముట్టి తనిఖీ) నిర్వహించినారు. గ్రామములో అనుమానితులను మరియు వివాదస్పద వ్యక్తులను పిలిపించి వారికి కౌన్సెలింగ్ (మంత్రణం)నిర్వహించి, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ S. చిరంజీవి గారు ప్రజలకు మద్యం తాగుట, గంజాయి వాడటం, పేకాట, మట్కా వంటి జూదములు ఆడడము వంటి చెడు అలువాట్ల వలన కలిగే కష్ట నష్టాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి వాడటము వలన యువత భవిష్యత్తునాశనం అవుతుందని, వారి కుటుంబము ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతుందని వివరించారు.

ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అక్రమ మద్యం క్రయ విక్రయాలు గంజాయి లేదా అసాంఘిక కార్యకలాపాలు యొక్క సమాచారం ఉంటే మా దృష్టికి లేదా 1972 నెంబర్ కు ఫోన్ చేయాలని, అదే విధంగా సైబర్ నేరాలు గురించి అప్రమత్తంగా వుండాలని, సైబర్ మోసాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు పోలీసులు విజ్ఞప్తి చేశారు. బాల్య వివాహాలు చేయరాదని సూచించడమైనది. నేరాలు చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయని ఎవరు కూడా నేరాలకు పాల్పడకూడదని ప్రజలు శాంతియుతంగా జీవించాలని, సూచించడమైనది. నేరాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించమని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు. చట్టవ్యతిరేఖ పనులు చేయరాదని, ఎవరైనా చేస్తే వారి సమాచారం మాకు ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా వుంచుతామని చెప్పినారు. రిజిస్ట్రేషన్ మరియు నెంబర్ ప్లేట్స్ లేని 18 బైక్స్ ను మరియు 02 బొలెరో వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నెంబర్ ప్లేట్ ను వాహనాలకు పెట్టుకోవాలని లేకపోతే మోటార్ సైకిల్స్ సీజ్ అవుతాయని ప్రజలకు సూచించినారు.

రాబోయే ఎన్నికల దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని రౌడీషీటర్లు సస్పెక్ట్స్ షీటర్లు ట్రబుల్ మంగర్స్ మరియు ఇతర సమస్యాత్మక వ్యక్తులకు ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని ఎటువంటి గొడవలు బెదిరింపులు అక్రమ కార్యకలాపాలు మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేపట్టరాదని హెచ్చరించినారు ఎన్నికల సమయంలో ఎటువంటి వాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకుంటుందని ప్రజల స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రత కల్పిస్తామని ప్రజలకు సూచించారు.

అదేవిధంగా గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణ కోసం ఇలాంటి కార్డెన్ సర్చ్ ఆకస్మికంగా నిర్వహిస్తామని తెలిపినారు. పోలీస్ సిబ్బందితో గ్రామంలో రూట్ మార్చ్ నిర్వహించి ప్రజలకు పోలీసుల ఉనికిని తెలియజేయడంతో పాటు శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు

# బోడుప్పల్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

## రికార్డు ధర రూ. 5 లక్షలకు లడ్డు దక్కించుకున్న కొత్త స్రవంతి కిషోర్ గౌడ్



**బోడుప్పల్/ సెప్టెంబర్ 27/వన్ నేషన్ (కిషోర్ జి.ఎం., రిపోర్టర్):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్, చెంగిచెర్ల డివిజన్ పరిధిలోని క్రాంతి కాలనీ (రోడ్ నెం. 3)లో వినాయక నిమజ్జన వేడుకలు అత్యం త వైభవంగా జరిగాయి. క్రాంతి కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా ఉత్కంఠభరితంగా సాగిన లడ్డూ వేలంపాట ప్రధాన ఆకర్షణగా నిలిచిం ది.పోటాపోటీగా సాగిన ఈ వేలంపాటలో మాజీ డిప్యూ టీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ దంపతులు రూ. 5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) భారీ మొత్తా నికి మహా గణపతి లడ్డూను దక్కించుకుని బోడుప్పల్ పరిసర ప్రాంతాల్లో సరికొత్త రికార్డు సృష్టించారు. అనంతరం క్రాంతి కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కొత్త కిషోర్ గౌడ్ దంపతులను ఘనంగా సన్మానించి లడ్డూను అంద జేశారు.ఈ సందర్భంగా కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ.. అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న వినాయక స్వామి ప్రసాదమైన లడ్డూ ను సొంతం చేసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్న ట్లు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో కాలనీ ప్రజలం దరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లా లని ఆయన ఆకాంక్షించా రు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, క్రాంతి కాలనీ గణే ష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ ప్రతి నిధులు, స్థానిక భక్తులు మరియు పలువురు ప్రము ఖ నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గణేష్ ఉత్సవాల ముగింపు

## పోలీసులకు బాలాపూర్ ఉత్సవ సమితి సత్కారం

బాలాపూర్, సెప్టెంబర్ 28 (వన్‌నేషన్): బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిన సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పోలీసు అధికారులకు కృతజ్ఞతాపూర్వక సన్మాన కార్యక్రమం






నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణలో అహర్నిశలూ శ్రమించి శాంతిభద్రతలను పరిరక్షించినందుకు గాను శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, బాలాపూర్ సీఐ సుధాకర్, ఎస్సైలు కోటేశ్వరరావు, ప్రసాద్, నవీన్, సోహెల్, నాగరత్న రెడ్డిలతో పాటు పలువురు పోలీస్ సిబ్బందిని సమితి ప్రతినిధులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ కల్లెం నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... గణేష్ నవరాత్రులు, లడ్డూ వేలం పాట, నిమజ్జన ఊరేగింపు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దిగ్విజయంగా పూర్తయ్యేందుకు సహకరించిన పోలీసు శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు మరియు భక్తుల సమన్వయంతోనే ఈ ఉత్సవాలు విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి పెద్దలు వంగేటి లక్ష్మారెడ్డి, సమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుంట సత్యనారాయణ రెడ్డి, వంగేటి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో కొత్త ఆశ్రయ కేంద్రాన్ని ప్రారంభించిన సీఎంసీ కమిషనర్

సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (వన్ నేషన్): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో గిగ్ మరియు డెలివరీ కార్మికుల కోసం కొండాపూర్‌లో ఏర్పాటు చేసిన కొత్త "ఆశ్రయ" కేంద్రాన్ని సీఎంసీ కమిషనర్ ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం మరియు అమెజాన్ ఇండియా భాగస్వామ్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గిగ్ కార్మికులకు పని సమయంలో అవసరమైన విశ్రాంతి మరియు ప్రాథమిక సౌకర్యాలను అందించడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశ్యం. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఆశ్రయ



కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కుదిరిన అవగాహన ఒప్పందం (MoU)లో భాగంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. మెట్రోపాలిటన్ ఏరియా & అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్ మార్గదర్శకత్వంలో ఆశ్రయ కేంద్రాల ఏర్పాటు కార్యక్రమం ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ఆశ్రయ కేంద్రం వారికి కొంతసేపు ఆగేందుకు, విశ్రాంతి తీసుకునేందుకు, రీఛార్జ్ చేసుకునేందుకు మరియు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలను వినియోగించుకునేందుకు ప్రత్యేక స్థలాన్ని అందిస్తుంది.

కొండాపూర్‌లోని ఆశ్రయ కేంద్రం అన్ని గిగ్ మరియు డెలివరీ ప్లాట్‌ఫామ్‌లలో పనిచేసే కార్మికులకు అందుబాటులో ఉంటుంది. వారు ఏ కంపెనీ లేదా ప్లాట్‌ఫామ్‌కు చెందినవారైనా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు. ఈ సమగ్ర విధానం ద్వారా గిగ్ వర్కర్ల విస్తృత వర్గానికి ఆశ్రయ కేంద్రం ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆహారం, వస్తువులు మరియు ఇతర అవసరమైన సేవలను నగరంలోని ప్రజలకు చేరవేయడంలో గిగ్ మరియు డెలివరీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రతిరోజూ నగరాన్ని చురుకుగా ముందుకు నడిపించే ఈ కార్మికుల అవసరాలను గుర్తిస్తూ, వారికి మరింత అనుకూలమైన పని వాతావరణాన్ని కల్పించేందుకు ఆశ్రయ కార్యక్రమం దోహదపడుతుంది. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి ప్రాథమిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా మరింత కార్మికులకు అనుకూలమైన, సమగ్ర మరియు సౌకర్యవంతమైన నగర వాతావరణాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎంసీ చర్యలు కొనసాగిస్తోంది.

# ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర..

### - భక్తులకు అన్నదానంతో సేవ-బీజేపీ హైదరాబాద్ రైతు మోర్చా కార్యదర్శి అశోక్ కుమార్ సేన్ - గణేష్ శోభాయాత్రలో భక్తుల సందడి

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (వన్‌నేషన్): హైదరాబాద్‌లో నిర్వహించిన గణేష్ శోభాయాత్ర భక్తుల సందడి, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ హైదరాబాద్ రైతు మోర్చా కార్యదర్శి అశోక్ కుమార్ సేన్‌కు సమాజ సేవకులు సునీల్ అగర్వాల్, పంకజ్ అగర్వాల్, దీపక్ అగర్వాల్, సుమిత్, గోయంకా పంకజ్ పట్వారీ, శంకర్ అగర్వాల్ స్వాగతం పలికారు. శోభాయాత్రలో పాల్గొన్న భక్తుల కోసం నిర్వాహకులు



అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సేవలందించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సమాజంలో సుఖశాంతులు, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గణేష్ శోభాయాత్రలో లక్షలాది మంది భక్తులు పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు.

### -జవహర్ నగర్ 3వ డివిజన్ లో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో

# అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు సన్మానం

జవహర్ నగర్, సెప్టెంబర్ 28 (వన్‌నేషన్): ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రజా సేవను విజయవంతంగా పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా సోమవారం జవహర్ నగర్ లో 3వ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కళికోట కమలాకర్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని శివాజీ నగర్, మార్వాడి లైన్, బిజెఆర్ నగర్ లలో గల అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి టీచర్ మరియు ఆయాలను సన్మానించి పిల్లలకు పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు.

ఈసందర్భంగా డివిజన్ బిజెపి అధ్యక్షుడు కళికోట కమలాకర్ మాట్లాడుతూ పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన భారతాన్ని నిర్మించడమే లక్ష్యంగా నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఈ విషయంలో అంగన్వాడీల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డివిజన్ ఇంచార్జ్ శ్యామ్ సుందర్ శర్మ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ల ఆయాల



సేవలు ఎంతో అమూల్యమైనవని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మరాఠి బాబు, సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు లిఖిత యాదవ్, డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల యాదగిరి, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఓరుగంటి లత, కార్యవర్గ సభ్యురాలు అందరి లలిత, మాజీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాఘవేంద్ర చారి, నాయకులు దుస్సా లక్ష్మీనారాయణ మహిళా నాయకు రాళ్ళు శ్యామల, భవాని, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# పాండెనవాగు SNDP పనులను పరిశీలించిన సీఎంసీ కమిషనర్

సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (వన్ నేషన్): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ పాండెనవాగు పరిధిలో కొనసాగుతున్న నాచీణ్ణా పనులను ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్, చీఫ్ ఇంజనీర్ మరియు ఇతర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొని వివిధ ప్రాంతాల్లో పనుల పురోగతి, క్షేత్రస్థాయి పరిస్థితులు మరియు అవసరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా నాలా అలైన్‌మెంట్ మరియు వెడల్పుకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. నాలా మార్గం, వెడల్పులో ఉన్న క్షేత్రస్థాయి సమస్యలతో పాటు, ప్రతిపాదిత పనులకు అవసరమైన ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు అంశాన్ని కూడా సమీక్షించారు. మారిచెట్టు జంక్షన్ వద్ద బల్కాపూర్ నాలాపై ఉన్న ఆక్రమణలను పరిశీలించడంతో పాటు, మారిచెట్టు నుంచి పంచవటి కాలనీ వరకు రోడ్డు విస్తరణ ప్రతిపాదనపై అధికారులతో చర్చించారు. పనులను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన క్షేత్రస్థాయి అంశాలను పరిశీలించారు. అదేవిధంగా విజేత సూపర్‌మార్కెట్ నుంచి చిత్రపురి మోడల్ రోడ్డు వరకు నాలా వెంబడి ప్రతిపాదించిన స్లిప్ రోడ్ను పరిశీలించారు.



ఈ మార్గాన్ని రోడ్-కమ్-బాక్స్ డ్రెయిన్గా అభివృద్ధి చేసే ప్రతిపాదనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

పంచవటి కాలనీ వద్ద షేక్‌పేట్ నాలా డైవర్షన్ పాయింట్‌ను కూడా కమిషనర్ పరిశీలించి, అక్కడి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. తదుపరి చర్యలకు సంబంధించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న అంశాలపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని, క్షేత్రస్థాయి అవసరాలను పరిష్కరించి, అవసరమైన పనులను వీలైనంత త్వరగా చేపట్టి SNDP పనుల్లో సకాలంలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

### మానసిక వికలాంగుల పిల్లలకు విద్య మరియు అభివృద్ధి కోసం

# అలెక్సా పరికరాలు ఎంతో ఉపయోగ పడతాయి

సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (వన్ నేషన్): మానసిక వికలాంగుల పిల్లలకు విద్య మరియు అభివృద్ధి కోసం అలెక్సా పరికరాలు ఎంతో ఉపయోగ పడతాయని, స్వీకార్ మల్టీ స్పెషలిటీ రీహాబులిటేషన్ సెంటర్ చైర్మన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత, డా : హనుమంత్ రావు అన్నారు. భారతరత్న లతా మంగేష్కర్ పుట్టినరోజు సందర్భంగా జూబ్లీ బస్ స్టేషన్ సమీపంలోని స్వీకార్ మల్టీ స్పెషలిటీ రిహబులిటేషన్ సెంటర్‌లో, అమెజాన్ ప్రతినిధుల సహకారంతో అలెక్సా ఫర్ ఆల్ ఎబిలిటీస్ కార్యక్రమాన్ని, ఎంఐఎం ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రీతి మిశ్రా ఉపాధ్యాయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 10 స్పెషల్ పాఠశాలు మరియు సంస్థలకు సంబంధించిన వందమంది ప్రతినిధులు పాల్గొన్నారు. బుద్ధిమాంద్య వికలాంగుల చిన్నారులు సంస్కృతిక కార్యక్రమాలు డాన్స్, పాటలు, నాటికలతో వారి ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా హనుమంత్‌రావు, ప్రీతిమిశ్రా






మాట్లాడుతూ ఈ కార్యక్రమం వైకల్యం గురించి కాదు ఇది సామర్థ్యం గురించి ప్రతి బిడ్డ తనను తాను వ్యక్తీకరించుకునీ, వారి బలాలను కనుగొనే మరియు విశ్వాసాన్ని అనుభవించే వాటిని సృష్టించుకోవ డం సులభమని అన్నారు. అలెక్స పరికరాలను పంపిణీ చేసినందుకు, అమెజాన్ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమానికి ఐ.ఎస్.ఎన్ ఫౌండేషన్, ఈజీ ట్రావెల్స్ వారు బుద్ధిమాంద్య పిల్లలకు ఉదయం అల్పాహారం తో పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసినట్లు, ఐ.ఎస్.ఎన్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ ఇనుగంటి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎస్.ఎన్ ఫౌండేషన్ సభ్యులు, ఈజీ ట్రావెల్స్ సభ్యులు కోటేశ్వరరావు, సుధాకర్, విశ్వనాథ్, సురేష్, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, ఫిజియోథెరపిస్టులు, విద్యార్థులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# చైల్డ్ కేర్ సంస్థలకు న్యాయ అవగాహన కార్యక్రమం




సికింద్రాబాద్, సెప్టెంబర్ 28 (వన్ నేషన్): హైదరా బాద్‌లోని చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్ (CCI) ప్రతినిధులు, హోమ్ ఇన్‌చార్జీలు మరియు సిబ్బందికి న్యాయపరమైన అవగాహన కల్పించేందుకు Rainbow Homes Program ఆధ్వర్యంలో సోమవారం సికింద్రాబాద్‌లోని నారాయణ భవన్‌లో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ గారు ప్రారంభ ఉపన్యాసం అందించి, సమావేశం నిర్వహణ నేపథ్యం, పిల్లల సంరక్షణ మరియు రక్షణలో సంస్థల బాధ్యతలను వివరించారు. విజయ భాస్కర్ గారు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఇటీవల నిర్వహించిన డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్షన్ కమిటీ సందర్భంగా వైద్యులు చేసిన సూచనలు, సలహాలపై కార్యక్రమంలో ప్రత్యేకంగా చర్చ జరిగింది. డా. రవికాంత్, డా. వసంత, డా. సుకన్య పాల్గొన్న వారితో ఆరోగ్య పరిరక్షణ, పిల్లల వైద్య అవసరాలు మరియు సంస్థల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.

ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (DLSA) కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. DCPU ప్రతినిధులు, హైదరాబాద్ బాలల సంక్షేమ కమిటీ (CWC) చైర్‌పర్సన్ శ్రీమతి శైలజ, CWC సభ్యురాలు శ్రీమతి తస్నీరు ప్రమోద పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి శ్రీదేవి మాట్లాడుతూ, సుప్రీంకోర్టు మరియు హైకోర్టు ఆదేశాల మేరకు District Legal Services Authority పరిధిలో పిల్లల హోమ్స్, వృద్ధాశ్రమాలు మరియు దివ్యాంగుల సంరక్షణ కేంద్రాలను సందర్శిస్తూ, అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌లోని Child Care Institutions (CCI) ను DLSA తరఫున ఎప్పుడైనా సందర్శించే అవకాశం ఉంటుందని, దీనిపై సంస్థలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. పిల్లల సంక్షేమం, రక్షణ మరియు హక్కుల పరిరక్షణ కోసం అన్ని సంస్థలు సమన్వయంతో పనిచేసి, హైదరాబాద్‌లోని జిల్లాలను ఒకే విధమైన ఉత్తమ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని సూచించారు.

పిల్లల హక్కులు, న్యాయ సహాయం మరియు చట్టపరమైన రక్షణపై CCIలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని శ్రీమతి శ్రీదేవి సూచించారు. ముఖ్యంగా పిల్లలకు తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యుల నుంచి రావాల్సిన ఆస్తి, వారసత్వ హక్కులు వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వారికి చట్టపరంగా లభించాల్సిన హక్కులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హైదరాబాద్‌లోని వివిధ CCIలకు చెందిన సంస్థల ప్రతినిధులు, హోమ్ ఇన్‌చార్జీలు మరియు సిబ్బంది కలిపి 100 మందికి పైగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన Rainbow Homes Program మరియు సహకరించిన DCPUను శ్రీమతి శ్రీదేవి అభినందించారు. ఈ కార్యక్రమంలో Rainbow Homes Child Care & Development Program Director శ్రీమతి శ్రీలత మోరంపూడి గారు, హైదరాబాద్ సిటీ డెస్క్ మేనేజర్ క్రాంతి కిరణ్, నాగరాజా, జయశ్రీ, నవీన్ రాజ్, శివరాణి, నమ్రత, సుజాత, ఎల్లయ్య, క్రాంతి కిషోర్ తదితరులు పాల్గొన్నారు. DCPU నుంచి జీవిత, సరస్వతి, స్రవంతి, శేఖర్, వనిత పాల్గొన్నారు.



# సంగారెడ్డి లో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

(1వ పేజీ తరువాయి)



కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఎంపీ సురేష్ షెట్కార్, డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లా డారు. అనంతరం జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం లో అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

### ఓట్ చోరీపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పోరాటం: సురేష్ షెట్కార్

ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ.. ఓట్ చోరీ అంశంపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటం చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో పార్లమెంట్‌లో ధర్నాలు, ఆందోళనలు నిర్వహించినప్పటికీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమ కార్యక్రమాలను కొనసాగించిందని ఆరోపించారు. బీహార్, బెంగాల్ ఎన్నికల్లో భారీగా ఓట్లను తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాల్సిన అవసరం ఉందని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల వ్యవస్థ చర్యలు తీసుకోవాలని సురేష్ షెట్కార్ కోరారు. మాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. SIR ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్లకు అభ్యంతరాలు, నోటీసులు రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ముఖ్యంగా మైనారిటీలు, ఎస్సీలు, పేదలు, బలహీన వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్ల ఓట్లు తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందన్నారు. ఏళ్లుగా ఒకే ప్రాంతంలో నివసిస్తూ, నిరంతరం ఓటు హక్కును వినియోగించుకుంటున్న వారికి సైతం నోటీసులు రావడానికి కారణమేంటని ఆమె ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో బూత్‌ల వారీగా పరిశీలిస్తే ఓటర్లకు నోటీసులు రావడం, వివిధ రకాల ధ్రువపత్రాలు సమర్పించాలని కోరడం వంటి అంశాలు తమ దృష్టికి వస్తున్నాయని తెలిపారు. అర్హులైన ఒక్క ఓటు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

### బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి: చంద్రశేఖర్ రెడ్డి

డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ నిశితంగా పరిశీలిస్తోందన్నారు. ప్రతి బూత్‌లో ఓటర్ల వివరాలను పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉన్నాయా లేదా అన్నది నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు అని, అర్హత ఉన్న ఏ ఒక్కరి పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సమాచారం, ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు పార్టీ శ్రేణులు సహకరించాలని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణి, సంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో కోలాహలంగా వాగ్దేవి నృత్యక్షేత్ర 'నర్తన' నాగార్జున '26' వార్షికోత్సవం



హైదరాబాద్, సెప్టెంబర్ 28 (వన్‌నేషన్): హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో 'వాగ్దేవి నృత్యక్షేత్ర' సంస్థ ఆధ్వర్యంలో "నర్తన '26" పేరిట 3వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం (సెప్టెంబర్ 28, 2026) సాయంత్రం 4:30 గంటలకు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురు ఎ. ఆశ్రిత పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ మంత్రి శ్రీ జి. వివేకానంద్ హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమంలో ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు, దూరదర్శన్ 'ఎ' గ్రేడ్ ఆర్టిస్ట్ గురు డాక్టర్ వినీల రావు మరియు భరతనాట్యంలో 'బాలశ్రీ' అవార్డు గ్రహీత, ఢీ సెలబ్రిటీ స్పెషల్ విన్నర్ వర్షిణి అర్ధ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాగ్దేవి నృత్యక్షేత్ర విద్యార్థులు సమర్పించిన వివిధ సాంప్రదాయ నృత్య రూపకాలు, కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాకారుల అభినయం, నాట్య విన్యాసాలు రవీంద్రభారతి ప్రాంగణంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభను నింపాయి. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కళాభిమానులు, తల్లిదండ్రులు హాజరై ప్రదర్శనలను తిలకించారు.




# ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సానుకూల స్పందన



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 28 వన్ నేషన్ ప్రతినిధి: ఎమ్మిగనూరు APUWJ (ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్) ప్రతినిధులు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరులో ప్రెస్ క్లబ్ ఏర్పాటు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు తదితర అంశాలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే గారు, సంబంధిత అధికారులతో చర్చించి ఈ అంశాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు APUWJ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, జర్నలిస్టులు, రిపోర్టర్లు పాల్గొన్నారు.

# సిరిసిల్లపై సీఎం గురి!

(1వ పేజీ తరువాయి)

అవసరమైన మౌలిక వసతులు, ఆర్థిక సహాయం కోసం చేనేత- జౌళి శాఖ కమిషనర్‌కు ఇప్పటికే ప్రతిపాదనలు పంపగా, ఇందుకు కావాల్సిన వ్యయం, తుది మంజూ రు నిధులు ఇంకా ఖరారు కావాల్సి ఉంది. ఈ బజార్ అందుబాటులోకి వస్తే నేత కార్మికుల కుటుంబాలకు స్థిరమైన ఉపాధి లభించే అవకాశం ఉంది.

### రూ. 345.78 కోట్లతో అభివృద్ధి పనులు

ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి రూ. 345.78 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సిరిసిల్లతో పాటు వేములవాడలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ విద్యా సముదాయంలో 5 నుంచి 12వ తరగతి వరకు సుమారు 2,600 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా 64 తరగతి గదులు, డార్మిటరీలు, డైనింగ్ బ్లాక్‌లతో దీనిని తీర్చిదిద్దనున్నారు. సిరిసిల్ల, కోనరావుపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను అందుబాటులోకి తేనున్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.99.40 కోట్లతో తలపెట్టిన 26 రకాల పనులకు సీఎం శ్రీకారం చుట్టనున్నారు.

ఇందులో భాగంగా మండపాలు, గోపురాలు, ప్రాకారాలు, నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, సీసీరోడ్లు, షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణం చేపట్టనున్నారు. సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన 'ఇందిరా మహిళా శక్తి భవన్'ను ప్రారంభించనున్నారు. సిరిసిల్ల, వేములవాడ, తంగళ్లపల్లి, వీర్నపల్లి, వేములవాడ రూరల్, రుద్రంగిలో నిర్మించబోయే ఆరు తహసీల్దార్ కార్యాలయాలు, వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేయనున్నారు. రుద్రంగిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు, వేములవాడలో మహిళా పోలీస్ స్టేషన్‌తో పాటు వేములవాడ, సిరిసిల్లలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు.

# తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ చానెల్ ఓనర్స్ నూతన అధ్యక్ష కార్యవర్గ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం

## - అక్టోబర్ 25న అధ్యక్ష, కార్యవర్గ ఎన్నికలు - హాడ్‌హాక్ కమిటీ కీలక తీర్మానాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (వన్‌నేషన్):** తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ ఛానల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్ష, కార్యవర్గ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన హాడ్‌హాక్ కమిటీ సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు. అక్టోబర్ 25న ఎన్నికలు నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాలులో నిర్వహించిన ఈ సమావేశానికి ఏడుగురు హాడ్‌హాక్ కమిటీ సభ్యులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. అసోసియేషన్ ఎన్నికల విధివిధానాలు, సభ్యత్వ నమోదు, కేబుల్ టీవీ ఛానళ్ల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సుమారు ఎనిమిది గంటలకు పైగా సుదీర్ఘంగా చర్చించారు. మొత్తం 15 మంది హాడ్‌హాక్ కమిటీ సభ్యుల్లో 13 మంది ఈ తీర్మానాలకు అంగీకారం తెలిపినట్లు కమిటీ వెల్లడించింది. ఆరుగురు సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలను నమోదు చేసినట్లు పేర్కొంది. ఒక సభ్యుడు నిర్ణయాలను వ్యతిరేకించగా, మరో సభ్యుడు బిజీగా ఉండటంతో తన అభిప్రాయాన్ని తెలియజేయలేదని తెలిపింది.

### అక్టోబర్ 25న ఎన్నికలు

అసోసియేషన్‌కు నూతన అధ్యక్ష, కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు ఎన్నికలు నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల విధివిధానాలను ప్రాతిపదికగా తీసుకుని, న్యాయ నిపుణుల సలహాతో ఎన్నికల ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన కేబుల్ టీవీ ఛానల్ ఓనర్స్‌కు ఎన్నికల ప్రక్రియపై పూర్తి సమాచారం అందించి, వారి ఓటు హక్కు ద్వారా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని తీర్మానించింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 27, 2026 వరకు సమాచార శాఖ (×ధూ=)లో దరఖాస్తు చేసుకున్న ఛానల్ ఓనర్స్‌కే ఓటు హక్కు కల్పించాలని కమిటీ నిర్ణయించినట్లు ప్రకటించింది.

### అధ్యక్ష అభ్యర్థికి రూ.10 వేల రుసుము

ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసే అభ్యర్థి రూ.10,000 నాన్‌రిఫండబుల్ రుసుము చెల్లించాలని తీర్మానించారు. అభ్యర్థికి కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ (10+2) ఉండాలని నిర్ణయించారు. అలాగే అధ్యక్ష పదవికి పోటీ చేసే అభ్యర్థికి హైదరాబాద్ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో కేబుల్ టీవీ ప్రధాన కార్యాలయం, స్టూడియో తప్పనిసరిగా ఉండాలని తీర్మానించారు. ఎన్నికల్లో గెలిచిన అధ్యక్షుడి పదవీకాలం రెండేళ్లు (24 నెలలు)గా నిర్ణయించారు. రాష్ట్రంలోని అర్హులైన కేబుల్ టీవీ ఛానల్ ఓనర్స్ అందరికీ సభ్యత్వ నమోదు, ఎన్నికల ప్రక్రియపై సమాచారం అందించాలని కమిటీ నిర్ణయించింది.

### కేబుల్ ఛానళ్ల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

తెలంగాణలోని అర్హులైన కేబుల్ టీవీ ఛానళ్ల సమస్యల పరిష్కారానికి హాడ్‌హాక్ కమిటీ కృషి చేయాలని తీర్మానించింది. I&PR ఆన్‌లైన్ ప్రక్రియలో నమోదు కాని ఛానళ్లు, IPTVలో చేర్చబడిన ఛానళ్లు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించింది. రాష్ట్ర సమాచార శాఖ మంత్రి, మీడియా అకాడమీ చైర్మన్, I&PR కమిషనర్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులను కలిసి అర్హత కలిగిన అన్ని కేబుల్ టీవీ ఛానళ్ల దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు అయ్యేంతవరకు కృషి చేయాలని తీర్మానించింది. అదేవిధంగా కేబుల్ టీవీ ఛానల్ ఓనర్స్‌కు హెల్త్ కార్డులు, ఆర్టీసీ బస్ పాసులు, అసెంబ్లీ, సెక్రటేరియట్ కవరేజ్ పాసులు, ఎంపానల్‌మెంట్ (రేట్ కార్డు) సాధించేందుకు కృషి చేయాలని నిర్ణయించింది.

### నూతన కార్యవర్గం ఏర్పడే వరకు హాడ్‌హాక్ కమిటీ

నూతన కార్యవర్గం ఎన్నికై, ప్రమాణ స్వీకారం చేసేంతవరకు మాత్రమే ప్రస్తుత హాడ్‌హాక్ కమిటీ కొనసాగుతుందని సమావేశం స్పష్టం చేసింది. కమిటీ రూపొందించిన నియమావళిని సభ్యులందరూ పాటించాలని, నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కమిటీ నిర్ణయించిన చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొంది. అర్హత కలిగిన ప్రతి కేబుల్ టీవీ ఛానల్ ఓనర్ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా అసోసియేషన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరింది.

### హాడ్‌హాక్ కమిటీ సభ్యులు

బొమ్మ అమరేందర్, ఎడెల్లి దేవేందర్ రెడ్డి, చిట్ల విజయకుమార్ రెడ్డి, ననుమాస సుభాష్ కుమార్, కన్నెబోయిన కుమారస్వామి, సీతారాల శ్రీరాములు, పిట్ల ప్రతాప్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

## - సార్ ను రద్దు చేయాలి.
## -వామపక్ష పార్టీల డిమాండ్.




**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 28 (వన్‌నేషన్):** భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, సార్ ను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, సిపిఎం కార్యదర్శి గోవిందు, సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, సిపిఐ ఎంఎల్ పార్టీ న్యూ డెమోక్రసీ నాయకులు ప్రసాదు డిమాండ్ చేశారు. సోమవారం వామపక్ష పార్టీలు సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటాన్ని ఈ నిరసనలో ప్రధానంగా కనపరిచారు. ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, సిపిఎం కార్యదర్శి గోవిందు, సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, సిపిఐ ఎంఎల్ పార్టీ న్యూ డెమోక్రసీ నాయకులు ప్రసాదు మాట్లాడుతూ ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగంలో ఓటు హక్కు భారత దేశ పౌరునికి వజ్రాయుధంగా పేర్కొన్నారు. అలాంటి ఓటు హక్కును నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ, అమిత్ షా కలిసి ఎన్నికల అధికారి అయిన జ్ఞానేశ్ కుమార్ ద్వారా ఆ ఓటు హక్కును లేకుండా సర్ పేరుతో తొలగించడానికి తీవ్రంగా ఖండించారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను సర్ పేరుతో తొలగించినట్లు తెలియజేశారు. గతంలో దేశంలో జరిగిన రాష్ట్రాలలో ఈ ఓట్ల తొలగింపు వల్ల అనేక రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి రావటానికి జ్ఞానేష్ కుమార్ ప్రధాన సూత్రధారిగా పేర్కొన్నారు. భారత ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి కలిగినటువంటి అధికారాలు ఉన్నాయని, ఈ సందర్భంగా తెలియజేశారు. భారత ఎన్నికల కమిషన్ ముగ్గురు ప్రధాన వ్యక్తులతో ఉంటుందని అందులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తొలగించి కేంద్రం మంత్రిమండలంలో ఉన్న మంత్రి ని సభ్యునిగా చేర్చడం అక్రమం అని తెలియజేశారు. ఎన్నికల సంఘాన్ని తిరిగి సుప్రీంకోర్టు న్యాయమూర్తితో ఎన్నుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ, అమీషా ఆదేశాలతో జ్ఞానేష్ కుమార్ భారత ఎన్నికల వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారని విమర్శించారు. ప్రధాని ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తల పనిచేస్తున్నాడని ఆరోపించారు. ఓట్లు తగ్గించే విధంగా సాఫ్ట్వేర్ను తయారుచేసి ఈసీఐని తన గుప్పెట్లో పెట్టుకుని రాష్ట్ర అధికారులు కూడా ఏమి చేయలేని విధంగా డేటా మొత్తాన్ని అమిత్ షా గుప్పెట్లో పెట్టుకోవడం తీవ్రంగా వ్యతిరేకించారు. దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో ఈవీఎంలు మిషన్లలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణ వచ్చిన నేపథ్యంలో బిజెపి సర్ ప్రక్రియను తనకు అనుకూలంగా మార్చుకోవడం దురదృష్టమని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని సీసీ పుటేజీలు ఇవ్వమని అడిగితే జ్ఞానేష్ కుమార్ తప్పుడు సమాచారంతో డొంక తిరుగుడు సమాధానం చెప్పడం సరైన పద్ధతి కాదని తెలియజేశారు. కావున బిజెపి కార్యకర్తగా పనిచేస్తున్న జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని వామపక్ష పార్టీలో డిమాండ్ చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాముడు, లక్ష్మీ నరసయ్య, రమేష్, సురేష్, కృష్ణ, తిమ్మన్న, ఆంథోని, సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, వీరేష్, తిమ్మ గురుడు, విజయేంద్ర, విరుపాక్షి నాయుడు, మాలిక్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు అనిఫ్, యేసుపు, జయన్న, గోవిందు,నల్లన్న , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామన్నపేట తహసీల్దార్‌ను కలిసి దివ్యాంగుల హక్కుల చట్టం--2016 పుస్తకాన్ని అందజేసిన

# విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ

**రామన్నపేట, సెప్టెంబర్ 28 (వన్‌నేషన్):** దివ్యాంగుల హక్కుల పరిరక్షణ, చట్టాలపై అవగాహన కల్పించడంలో భాగంగా విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు రామన్నపేట మండల తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దివ్యాంగుల సమస్యలను తాసిల్దార్ కు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం అశోక్ వివరించారు అనంతరం దివ్యాంగుల సమస్యలనుదివ్యాంగుల హక్కుల చట్టం--2016 (Rights of Persons with Disabilities Act, 2016) పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ మాట్లాడుతూ, దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన దివ్యాంగుల హక్కుల చట్టం--2016లోని నిబంధనలు ప్రతి ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, విద్యాసంస్థలు మరియు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు.

ముఖ్యంగా విద్య, ఉపాధి, రిజర్వేషన్లు, సామాజిక భద్రత, అందుబాటులో ఉండే వసతులు, వివక్షకు వ్యతిరేకంగా రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర అంశాలపై దివ్యాంగులకు చట్టబద్ధమైన హక్కులు ఉన్నాయని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న దివ్యాంగులకు కూడా తమ హక్కులు, ప్రభుత్వ పథకాలు మరియు చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పించేందుకు అధికారులు సహకరించాలని ఫోరం కోరింది. ప్రతి



మండల స్థాయిలో దివ్యాంగుల హక్కుల చట్టం--2016పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా దివ్యాంగులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు మరియు దివ్యాంగుల సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఫోరం ప్రతినిధులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు. గౌరికే రేణుక. రాష్ట్ర సహాయ కార్యదర్శి. గుండ్లపల్లి నాగేశ్వర్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యం

(1వ పేజీ తరువాయి)

తెలిపారు. బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని నవంబరు నుంచి ప్రారంభిస్తామని భట్టి తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే గురుకులాల్లో పెండింగ్ బిల్లులను త్వరలోనే క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. గురుకుల విద్యాలయాలకు సొంత భవనాలను మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేయగా... ఆ అంశాన్ని పరిశీలిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు.